RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 10 పేజీలు - 05 వెల - 04/- శుక్రవారం 4 అక్టోబర్ 2024

తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం విచారణ నేటికి వాయిదా

న్యూఢిల్లీ,అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి : తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం ఉదయం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది.

మిగతా 2లో

గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు

15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి

ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి

జీఎస్డీపీపై సచివాలయంలో చంద్రబాబు నాయుడు సమీక్ష



అమరావతి,అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి :ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై సచివాయలంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు.

మిగతా 2లో

ఇంద్రకీలాద్రిపై వైభవంగా ప్రారంభమైన శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం

వేకువజామునే కనకదుర్గమ్మకు స్నపనాభిషేకం

బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ తల్లి



రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది

మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే ...: వైఎస్ జగన్

అమరావతి,అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి :ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు.రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం అనేవి చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే అదే మనల్ని తర్వాత విజయతీరానికి చేరుస్తుందని కార్యకర్తలతో అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందని జగన్ తెలిపారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలపై క్రమంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు. వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందన్న జగన్.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.

సనాతన ధర్మంపై ఏకమవ్వాలి

: డిప్యూటీ సీఎం పవన్

తిరుపతిలో వారాహి సభ

హాజరైన పవన్ కల్యాణ్

సనాతన ధర్మ కోసం ప్రాణాలైనా ఇస్తానని ప్రకటన

తిరుపతి అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి :తిరుపతిలో నిర్వహించిన వారాహి సభలో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దానికి పైగా తనను, తన కుటుంబాన్ని కొందరు అవమానించారని, నీచంగా మాట్లాడారని పవన్ కళ్యాణ్ అన్నారు. అయినప్పటికీ ఒక్క మాట మాట్లాడలేదని, అధికారం వచ్చినా%ా% ప్రతీకార రాజకీయాలు చేయాలనుకోలేదని చెప్పారు. కానీ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని అవహేళ చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని అన్నారు.ఇది సినిమాలకు, రాజకీయాలకు సమయం కాదని. సనాతన ధర్మాన్ని కాపాడుకుంటే, ఆ ధర్మమే అందర్నీ రక్షిస్తుందన్నారు. ఇవాళ నిర్వహిస్తున్న వారాహి సభ చాలా ప్రత్యేకమైనదని, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయింది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలపై మా దృష్టి ఉంటుంది.రాష్ట్రంలో నెగ్గిన కూటమి ప్రభుత్వం కేంద్రానికి బాసటగా నిలిచింది. ఎన్నికల్లో కూటమి గెలిస్తే ఎలాంటి పగ, ప్రతీకారాలకు తావు ఉండదని చెప్పాం, అది చేసి చూపిస్తున్నాం అన్నారు.**మిగతాది 2లో...**

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

: మంత్రి నారా లోకేశ్

హోంమంత్రి అనిత అధ్యక్షతన మంత్రుల ఉపసంఘం సమావేశం

డ్రగ్స్ కట్టడిపై చర్చ హాజరైన మంత్రి లోకేశ్

అమరావతి,అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి : సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం రెండో సమావేశం ఇవాళ సచివాలయంలో జరిగింది.హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ తో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. "మాదక ద్రవ్యాలపై కఠినంగా వ్యవహరించకపోతే ఒక తరాన్ని నష్టపోతాం.**మిగతాది 2లో...**

రైల్వే ఉద్యోగులకు బోనస్

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

ప్రధాని మోదీ అధ్యక్షతన

కేంద్ర క్యాబినెట్ సమావేశం

రైల్వే ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం

ఐదు ప్రాంతీయ భాషలకు ప్రాచీన హోదా

2లో

మతస్వేచ్ఛపై యూఎస్‌సీఐఆర్ఎఫ్ నివేదిక..

. ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్

యూఎస్‌సీఐఆర్ఎఫ్ ప్రేరేపిత కథనాలతో తప్పుడు ప్రచారం చేస్తోందన్న భారత్

ఇది రాజకీయ అజెండాతో కూడిన పక్షపాత సంస్థ అని విమర్శ

కుట్రపూరిత నివేదికను తిరస్కరిస్తున్నామన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

2లో

భక్తులకు శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎండి ఫిరోజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పోన్నాపురం గ్రామం నందు ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం దగ్గర నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పోన్నాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.12వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తులందరూ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని నంద్యాల నియోజకవర్గ ప్రజలకు నవరాత్రుల శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో షేక్ మున్నా కోడూరు జగదీష్ , వడ్డే జనార్ధన్ , నాగమద్దిలేటి , ఈడిగా జనార్ధన్ గౌడ్ , మాజీ సర్పంచ్ భాస్కర్ , ఖాజా శంకర్ , సురేష్ చౌదరి , కెసిపి పుల్లయ్య , కోడూరు శీను , విశ్వనాథ్ గౌడ్ ,విద్యా కమిటి చైర్మెన్ నాగార్జున, ఎమ్మార్పీఎస్ రాము , నాగేశం , అబ్దుల్లా , జనసేన పార్టీ ఇంచార్జీ శీలం శ్రీకాంత్, టిడిపి నాయకులు రాఘవ ,రామ్ నరసింహ, గోవిందు రాజులు, బిజెపి నాయకులు మోహన్ కిరణ్, నాగభూషణం మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పొన్నపుర%శీ% గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 2014-15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి.....ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి 4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు....సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్లా దోహద పడాలన్నారు.

ఇంద్రకీలాద్రిపై వైభవంగా ప్రారంభమైన శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం

వేకువజామునే కనకదుర్గమ్మకు స్నపనాభిషేకం

బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ తల్లి

అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి :

కనకదుర్గమ్మ కొలువైన బెజవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేకువజామునే జగన్మాతకు స్నపనాభిషేకం, ఇతర పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రోజు నుండి 12వ తేదీ వరకూ రోజుకో అలంకారంలో దుర్గమ్మ భక్తులను అనుగ్రహిస్తారు. భక్తుల కొంగుబంగారంగా పేరొందిన జగజ్జనని దర్శనానికి భక్తులు విశేషంగా తరలి వస్తున్నారు. దీంతో ఆలయం, పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా మారాయి. దసరా ఉత్సవాల వేళ అంతరాలయ దర్శనాలను నిలిపివేశారు. ఈ ఉత్సవాల్లో నిత్యం లక్షకుపైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటారని అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా దాదాపు నాలుగున్నర వేల మంది పోలీసులను బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఆలయం వద్ద భక్తుల రద్దీని సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిశితంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మరో పక్క ఇంద్రకీలాద్రిపై భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతర వివరాలను భక్తులు తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్ ను ఆలయ అధికారులు అందుబాటులోకి తీసుకుచ్చారు.

మిజోరం గవర్నర్ తో నాగ్ భేటి

విశాఖపట్నంఅక్టోబర్3 ఆంధ్ర ప్రగతి :

సినీ హీరో అక్కినేని నాగార్జున ఈ రోజు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును కలిశారు.. షూటింగ్ కోసం విశాఖకు వచ్చిన ఆయన నేడు హరిబాబు ఇంటికి వెళ్లారు..ఇటీవల అనారోగ్యానికి గురైన హరిబాబు విశాఖలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు నాగార్జున.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. అక్కినేని నాగార్జున తండ్రి అక్కినేని నాగేశ్వరరావుతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు గవర్నర్ కంభంపాటి హరిబాబు..

ఉపాధి హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 03: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఎంపీడీవోలు, ఏపీఓలు, క్షేత్రస్థాయి సిబ్బంది ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశు సంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి జనార్దన్ రావు కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం

కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో నందికొట్కూరు, దొర్నిపాడు, జూపాడుబంగ్లా, అవుకు, ఉయ్యాలవాడ, తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయన్నారు. ఉపాధి హామీ కింద అన్ని పారామీటర్లలో దిగువ స్థానంలో ఉన్నామని క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకొని కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. గతవారం లక్ష్య సాధన పై తీవ్రంగా చెప్పినప్పటికీ పురోగతి కనబడడం లేదన్నారు. హార్టికల్చర్ కింద గడివేముల, దొర్నిపాడు, సంజామల, కొలిమిగుండ్ల, ప్యాపిలి, డోన్, బేతంచర్ల మండలాలు వెనకబడి ఉన్నాయని ఏదో కారణాలు చెప్పి తప్పించుకోవడం సరికాదన్నారు. పూర్తిచేసిన పనులపై థర్డ్ పార్టీతో విచారణ చేయిస్తామన్నారు. మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్ ఇతర ప్రభుత్వ సంస్థల ఆవరణాలలో సంస్థాగత ప్లాంటేషన్ కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. 55 ఫారం పాండ్లకు గాను 44 పూర్తి చేశారని అసంపూర్తిగా ఉన్న ఫారం పాండ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనుల్లో జీరో శాతం పురోగతి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న పశుసంపద షెడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దినసరి సరాసరి కూలి వేతన చెల్లింపులో దిగువ స్థానంలో ఉన్నామని వేతన కూలి రేటు పెంచేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సనాతన ధర్మంపై ఏకమవ్వాలి

సనాతన ధర్మం అన్ని ధర్మాలను, మతాలను గౌరవిస్తున్నారు. అదే విధంగా ఇస్లాం, క్రైస్తవం, సిక్కిజం, బౌద్ధ, ఇతర మతాల నుంచి మంచిని నేర్చుకుని పాటించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.గతంలో తాను కులం చూడలేదని, మతం చూడలేదని నష్టపోయిన రైతులు అందరికీ ఆర్థిక సాయం చేసి ఆదుకున్నట్లు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. హిందువులపై, హిందూ దేవుళ్లపై చేసినట్లు ఇతర మతాలపై, వారి దేవుళ్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయాలంటే వణికిపోతుంటారు. ఎందుకంటే మనలో లేని ఐకమత్యం వారిలో ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు.తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామికి జరిగిన అవమానంపై ఓ భక్తుడిగా ప్రశ్నిస్తే అవహేళన చేస్తున్నారు. ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే నవ్వారు. భిన్నత్వంలో ఏకత్వం చూపించేది సనాతన ధర్మం. కొందర్ని భగవంతుడు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి, జంతువు కొవ్వుతో కలిపి తయారు చేసి అపచారం చేస్తే మేము మాట్లడకూడదా అని నిలదీశారు.జంతువు ఈ సందర్భంగా వారాహి బహిరంగ సభలో కేంద్రానికి పలు సూచనలు చేస్తూ డిక్లరేషన్ ను విడుదల చేశారు. ఏ మతానికి, ధర్మానికి భంగం కలిగినా ఒకేలాగా స్పందించేలా బలమైన చట్టం తీసుకురావాలని కోరారు. సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని దానికి ప్రతి సంవత్సరం కేంద్రం నిధులు విడుదల చేయాలని సూచించారు. అన్ని ఆలయాల్లో ప్రసాదంలో వినియోగించే నాణ్యమైన వస్తువులు సరఫరా చేసి ధ్రువీకరించే విధానాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా, విద్యా, కళా, ఆర్థిక, పర్యావరణ, కేంద్రాలుగా తయారు చేయాలని కోరారు.

రైల్వే ఉద్యోగులకు బోనస్

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం

రైల్వే ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం

మరో ఐదు ప్రాంతీయ భాషలకు ప్రాచీన హోదా

అక్టోబర్3 ఆంధ్ర ప్రగతి : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. కేంద్ర క్యాబినెట్ భేటీ వివరాలను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు.

రైల్వే ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం. 11.72 లక్షల మంది ఉద్యోగులకు రూ.2028.57 కోట్ల బోనస్.

చెన్నైమెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు ఆమోదం. రెండో దశలో రూ.63,246 కోట్లతో 119 కిలోమీటర్ల మే మెట్రో రైల్ ప్రాజెక్టు

చెన్నై మెట్రో రైల్ ఫేజ్-2 ప్రాజెక్టు మూడు కారిడార్లుగా విభజన... 120 స్టేషన్ల ఏర్పాటు. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యం.

వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (పీఎంఆర్కేవీవై), కృషోన్నతి యోజన (కేవై) పథకాలకు క్యాబినెట్ ఆమోదం.

రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ఈ రెండు పథకాల అమలు. వ్యవసాయ రంగానికి సంబంధించిన 18 స్కీములను ఈ రెండు పథకాల పరిధిలోకి తీసుకువస్తారు.

నూనె గింజల ఉత్పత్తి 2030-31 నాటికి 69.7 టన్నులకు పెంచాలని నిర్ణయం

దేశంలో మరో ఐదు ప్రాంతీయ భాషలకు ప్రాచీన హోదా. బెంగాలీ, అస్సామీ, మరాఠీ, ప్రాకృత, పాళి భాషలకు ప్రాచీన హోదా.

మతస్వేచ్ఛపై యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదిక... ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్

భారత్‌లో మతస్వేచ్ఛపై దాడి జరుగుతోందంటూ యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడమ్ (యూఎస్సీఐఆర్ఎఫ్) నివేదికపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదిక పక్షపాతంతో రూపొందించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మండిపడింది. భారత్‌పై యూఎస్సీఐఆర్ఎఫ్ ప్రేరేపిత కథనాలను వండి వార్చుతోందని ఆరోపించింది. భారత్‌కు సంబంధించినంత వరకు ఆ సంస్థ తప్పుగా ప్రచారం చేస్తోందని తెలిపింది.యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికపై మా అభిప్రాయం అందరికీ తెలుసునని, ఇది రాజకీయ అజెండాతో కూడిన పక్షపాత సంస్థ అని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ఇలాంటి కుట్రపూరిత నివేదికను తాము తిరస్కరిస్తున్నామన్నారు.

ఇలాంటి నివేదికలు ఇవ్వడం యూఎస్సీఐఆర్ఎఫ్‌ని మరింత అప్రతిష్ఠపాలు చేస్తుందన్నారు. ఇలాంటి కుట్రపూరిత అజెండాలకు యూఎస్సీఐఆర్ఎఫ్ దూరంగా ఉండాలని సూచించారు. అమెరికాలో అంతర్గతంగా ఉన్న మానవ హక్కుల సమస్యలను పరిష్కరించడంపై యూఎస్సీఐఆర్ఎఫ్ దృష్టి సారిస్తే బాగుంటుందని హితవు పలికారు.

తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారం విచారణ నేటికి వాయిదా

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించి నందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్ ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేవది సిద్ధం చేసే టప్పటికీ సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే.. విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే.. ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం.. ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్తలపై నమ్మకం లేదంటున్నారు. అయితే ఇలాంటి కేసులను సుప్రీంకోర్టు తమ పర్యవేక్షణలో దర్యాప్తు చేయిస్తుందా లేదా అన్నదానిపై న్యాయనిపుణుల్లో సందేహాలు ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైవీ సుబ్బారెడ్డి కూడా పిటిషన్ దార్లలో ఉండటంతో.. ఆయన కోసం దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను ప్రశ్నించబోరని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఏమైనా శుక్రవారం ఉదయం జరిగే విచారణలో కేంద్ర ప్రభత్వం వెల్లడించే అభిప్రాయాన్ని బట్టి ఏ సంస్థ దర్యాప్తు చేయాలన్నది ఖరారు చేసే అవకాశం ఉంది. ద

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్య

(మొదటి పేజి తరువాయి)

గంజాయి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేపట్టాలి. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలపై అధ్యయనం చేయాలి. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు మహిళా పోలీసుల సేవలను కూడా వినియోగించుకోవాలి. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు అవగాహన కలిగించేలా వీడియోల ప్రదర్శనకు చర్యలు చేపట్టాలి. యువగళం పాదయాత్రలో గంజాయి వల్ల ప్రజలు పడుతున్న బాధలు స్వయంగా చూశాను. మంగళగిరిలోనూ గంజాయి సరఫరాపై మహిళలు పెద్దఎత్తున ఫిర్యాదులు చేశారు. గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు సెలబ్రిటీలను భాగస్వామ్యం చేస్తాం" అని నారా లోకేశ్ వివరించారు.గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేయనున్న ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. అమరావతిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 26 జిల్లాల్లో నార్కోటిక్ కంట్రోల్ సెల్స్ నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1908 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేయనున్నారు.

గీతా జయంతి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో
భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

ఆంధ్రప్రదేశ్ కర్నూలు అక్టోబర్ 03: డిసెంబర్ 11న గీత జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలకు ఈ సంవత్సరం 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగం, (ధ్యాన యోగం) నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత కంఠస్థం చేసిన వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. 6 –7 తరగతులకు ఒక విభాగంగా, 8–9 తరగతులకు ఒక విభాగంగా, 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి మరొక విభాగంగా పోటీలు నిర్వహించబడును. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందించబడును. నంద్యాల జిల్లాకు నంద్యాల జిల్లాలో, కర్నూలు జిల్లాకు కర్నూలు జిల్లాలో వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. పోటీలు నిర్వహించే తేదీలు మరియు వేదిక పది రోజులు ముందుగానే ప్రకటించబడునని తెలిపారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మరియు ప్రైవేటు విద్యాసంస్థల
గుర్తింపు రద్దు చేయాలి

పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఏస్ .ఎం .డి .రఫీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: నంద్యాల పట్టణంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో భవన మరియు ఇతర నిర్మాణ సంఘం కార్యాలయంలో పిడిఎస్యు నంద్యాల డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఏస్ .ఎం .డి .రఫీమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని విద్యాశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని అమలు పరచకుండా రాష్ట్రంలో ఉన్న ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు మరియు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం సెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో ఉన్న ఆర్ఐవో ఆదేశాలను ఏ ఒక్క విద్యాసంస్థలకు పంపించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు కళాశాలలో గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి నిన్నటి రోజున అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని ఒక సర్కులర్ జారీ చేసినప్పటికీ ఆ సర్కులర్ జిల్లా ఆర్ ఐ ఓ గారు ఎందుకు విద్యాసంస్థలకు పంపించలేదని ప్రశ్నించారు.. రేపటి నుంచి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తే ప్రత్యక్షంగా విద్యాసంస్థలకు వెళ్లి నాయకులు తరగతులను బహిష్కరిస్తారని విద్యాసంస్థల యాజమాన్యులకు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు పాటించి సహకరించాలని తెలిపారు. లేనిపక్షంలో ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్ ,హరి,బాలాజీ,చందు,వంశీ,పవన్,ధను,వినయ్, తదితరులు పాల్గొన్నారు

కాలువలో పూడికను తీపించే పనులను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: నంద్యాల పట్టణం లోని 19వ వార్డు పోన్నాపురం దగ్గర ఉన్న కేసీ కెనాల్ చిన్న కాలువ లో చెత్త చెదారం పేరుకుపోవడంతో పిచ్చి మొక్కలు మొలచి నీటికి అడ్డం పడడంతో వాటిని తొలగించేందుకు మిట్నాల గ్రామానికి చెందిన చిలుకూరి రవి చౌదరి ఏర్పాటుచేసిన పూడిక తీసివేయు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారం కాలువలో వేయకుండా వాటికి కేటాయించిన చెత్త కుండీలలోనే వేయాలని కోరారు చెత్త కాలువలో వేయడం ద్వారా నీరు పోవడానికి అడ్డుపడి పిచ్చి మొక్కలుగా తయారై కాలువ మొత్తం పాకాయని వాటి ద్వారా కేసీ కెనాల్ కాలువలో నీళ్లు సరిగ్గా రాకపోవడంతో పంటలు వేసుకునే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు కాబట్టి ప్రజలు గమనించి చెత్తను వెయ్యరాదని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్నా , కోడూరు జగదీష్ , వడ్డే జనార్ధన్ , నాగమద్దిలేటి , ఈడిగా జనార్ధన్ గౌడ్ , మాజీ సర్పంచ్ భాస్కర్ , ఖాజా శంకర్ , సురేష్ చౌదరి , కెసిపి పుల్లయ్య , కోడూరు శీను , విశ్వనాథ్ గౌడ్ ,, కమిటి ఛైర్మెన్ నాగార్జున, ఎమ్మార్పీఎస్ రాము , నాగేశం , అబ్దుల్లా , జనసేన పార్టీ ఇంచార్జీ శీలం శ్రీకాంత్, టిడిపి నాయకులు రాఘవ ,రామ్ నరసింహ, గోవిందు రాజులు, మోహన్ కిరణ్, నాగభూషణం మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పోన్నాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి నేత శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03: మహానంది గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీయువ నేత సూరే శ్రీనివాసులు గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసులు స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నురు రామలింగారెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గిరిజన కాలనీని ఐటీడీఏలో చేర్పించి మౌలిక వసతులు కల్పించాలి

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 03: మహానంది మండలం అబ్బిపురం గిరిజన కాలనీని ఐటీడీఏ లో చేర్చి.ఇంటి నిర్మాణాలు. రోడ్డు నిర్మాణము. వీధి కాలువలు. మరుగుదొడ్డు లాంటి మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ మహానంది మండల సమితి ఆధ్వర్యంలో మహానందికి విచ్చేసిన శ్రీశైలం నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు సిపిఐ మండల సహాయ కార్యదర్శి.తుపాకుల వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు.గురుమూర్తి. శాఖ కార్యదర్శి లక్ష్మయ్య మహిళా నాయకురాలు లక్ష్మీదేవి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు మాట్లాడుతూ..

మహానంది మండలం అబ్బిపురం గ్రామంలో 15 సంవత్సరాల క్రితం 32 గిరిజన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గతంలో కూడా ఆత్మకూరు శాసనసభ్యులుగా ఉన్న బుడ్డా. రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూములు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ చందాన. గిరిజన కాలనీ ఏ మాత్రం అభివృద్ధి చెందగా పూరి గుడిసెలలో మట్టి రోడ్డులో వర్షాలకు పూరి గుడిసెలు మునిగి గిరిజన ప్రజలు జీవనం సాగిస్తున్న అధికారులు అధికార పార్టీ నాయకులు ఏమాత్రం పట్టించకపోవడం బాధాకరమని అన్నారు. అబ్బిరం గిరిజన కాలనీలో మౌలిక కల్పించాలని గత నెలలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడించగా మహానంది ఎంపీపీ యశస్విని గారు మట్టి రోడ్డుకు రెండు లక్షలు అప్పటికప్పుడు నిధులు మంజూరు చేసినా అది ఏ మూలకు చాలక పోవడంతో తూతూ మంత్రంల రోడ్డు నిర్మాణం సాగిందని అన్నారు.

శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు అబ్బి పురం గ్రామ గిరిజన కాలనీ సందర్శించి గిరిజనులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆ గిరిజన గ్రామాన్ని ఐటిడిఏ లో చేర్పించి ప్రభుత్వం నిధుల ద్వారా ఇంటి నిర్మాణాలు. రోడ్డు మరుగుదొడ్లు. వీధి కాలువలులాంటి మౌలిక వస్తువులు కల్పించి గ్రామ అభివృద్ధి చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 32 కుటుంబాల చెందిన ప్రజలు యువకులు.మహిళలు.పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి యువ నాయకులు కేఎల్ దీపక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: నంద్యాల తెలుగుదేశం పార్టీ 31 వార్డు టిడిపి యువ నాయకులు కేఎల్ దీపక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కేఎల్ దీపక్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ . తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ దీపక్ రెడ్డి ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు . అలాగే దీపక్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బుజ్జి (రాజేష్) , షేక్ అలీ , సయ్యద్ మహమ్మద్ ఫరూక్ , ముద్దం నాగ నవీన్ , కామిని మల్లికార్జున , మిద్దె ఉసేని , 36వ వార్డు మారుతి , గోవిందు నాయుడు , గాలి చంద్రశేఖర్ ఇసుక చాంద్ బాషా , ఆదిల్ అడ్వకేట్ , విగ్నేష్ , భాస్కర్ దేవనగర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 03: అయ్యలూరు మరియు పెద్ద కొట్టాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు ఆధ్వర్యములో పొలంపిలుస్తోంది కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల డి.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నంద్యాల వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మాట్లాడుతూ.. అయ్యలూరు గ్రామములో ముఖ్యమైన పంట వరి అని వరి లో సమగ్ర పోషకాల యాజమాన్యం గురించి సవివరంగా వివరించి రైతులు పోటాష్ ఎరువులు తప్పకుండా 20 కేజీలు వాడడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది తద్వారా తెగుళ్లు మరియు పురుగుల ఉధృతి తగ్గుతుందని దీని ద్వారా రైతులకు పురుగు మందులు వాడకంలో అయ్యే ఖర్చు కొంచం తగ్గించుకోవచ్చని తెలియజేసారు. మందు అలాగే పెద్ద కొట్టాల గ్రామములో మండల వ్యవసాయ అధికారి, నంద్యాల ఇ. ప్రసాద రావు మాట్లాడుతూ రైతులు 3 సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకొని మట్టి పరీక్ష ఆధారిత ఎరువులు వాడుకోవాలని తెలియజేసారు. తదుపరి వరి మరియు మొక్కజొన్న పంట పొలాలను సందర్శించి మొక్కజొన్న పంటలో ఎండు తెగులు ఉధృతి గమనించడము జరిగినది. ఈ ఎండు తెగులు సోకడము వలన మొక్క వేరు నల్లగా మారి మొక్కలు చనిపోవడం జరుగుతుందని తెలియజేసారు. దీనికి నివారణగా ట్రైకోడెర్మ విరిడీ అనే మందును 100 కేజీ ల పశువుల ఎరువుకి 2 కేజీ ల ట్రైకో డెర్మ విరిడీ ని కలిపి బెల్లం నీళ్లు చిలకరిస్తూ ఒక వారం రోజులు మగ్గబెట్టి తరువాత పొలములో చల్లుకోవడం ద్వారా లేదా ట్రికోడెర్మ విరిడీ ని నీళ్లలో కలిపి మొక్కల కాండం దగ్గర పోయడం ద్వారా తగ్గించుకోవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ ముక్తార్ బాషా, వి ఏ ఏ లు షర్మిల, అనిల్ కుమార్ రెడ్డి, ఇరు గ్రామాల సర్పంచ్ లు అయిన ఓబులేసు, వెంకట రమణ, ఎంపీటీసీ రషీద్, గ్రామ పెద్దలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

రాత్రి సమయాల్లో మోటార్ సైకిళ్ళు
దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్ట్

-వారి వద్ద నుండి 5 వాహనాలు స్వాధీనం. -ఏస్ .ఇస్మాయిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 2 టౌన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: నంద్యాల 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ల దొంగతనం కేసులలో నంద్యాల జిల్లా ఎస్.పి, ఆధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు, శ్రీ ఎన్. యుగంధర్ బాబు, డి.ఎస్.పి. గారి ఆధ్వర్యములో నంద్యాల 2 టౌన్ పోలీసు స్టేషన్ సి.ఐ. పిక్ ఇస్మాయిల్ నాయకత్వములో నంద్యాల 2 టౌన్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ. అయిన శ్రీ బి. సురేశ్ ఈ దినము అనగా 03.10.2024వ తేదీ ఉదయం తన సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు, ఇమ్మానియ్యెలూ, కానిస్టేబుళ్లు శివ కుమార్ మరియు సురేశ్ రెడ్డి సహకారముతో మోటార్ సైకిళ్ళను దొంగిలించిన నేరస్తులను అదుపులోనికి తీసుకొని వారి విచారించగా వారు నంద్యాల టౌన్ లో వివిధ ప్రాంతాలలో రాత్రి సమయములలో దొంగిలించిన 5 మోటార్ సైకిల్లను వారివద్ద నుండి రికవరీ చేసి వారిని రిమాండుకు తరలించడం అయినది.

1).గొంగటి అభిషేక్, వయస్సు, 21 సం.లు, తండ్రి. గొంగటి ఇమ్మానియెలూ, ఎస్.బి.ఐ కాలనీ, నంద్యాల టౌన్,

2).యాటా మహేంద్ర, వయస్సు.20 సం.లు. తండ్రి, బాల మద్దిలేటి, తమ్మడపల్లి గ్రామము, మహానంది మండలము

3).అనుపురి. శివ దుర్గా, వయస్సు, 18సం.లు, తండ్రి, పుల్లయ్య, అరుంధతి నగర్ (హరిజన పేట), నంద్యాల టౌన్.

ఎస్.బి.ఐ. కాలనీ లోని సింగ్ కాలనీ ఎదురుగా గల రోడ్డు మీద అరెస్టు చేయడమైనది.

05 మోటార్ సైకిల్లు రికవరీ వాటి విలువ దాదాపుగా 4 లక్షల రూపాయలు అవుతుందని తెలియజేయడం అయినది. ఈ కేసు విచారణలో నేరములో పాల్గొన్న వై.ఎస్.ఆర్. నగర్ కు చెందిన పాత నేరస్తుడు అయిన షిండే చంద్ర, తండ్రి, డ్యాన్స్ రాముడు, పరారీ లో ఉన్నాడని, అతనిని త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామని సి.ఐ. తెలియజేయడమైనది.

మోటార్ సైకిల్ల రికవరిలో ప్రతిభ కనబరచిన సిబ్బందిని డి.ఎస్.పి. శ్రీ. ఎన్. యుగంధర్ బాబు గారు అభినందించడం అయినది. ప్రతిభ కనబరచిన సిబ్బందికి నగదు రివార్డు ఇవ్వడం అయినది.

ఈ సందర్భంగా నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు తమ మోటార్ సైకిళ్ళను తాళము వేసి జాగ్రత్తగా ఇంటివద్ద ఉంచుకొవాలని,రికార్డులు లేని వాహనాలు కొనవద్దని తెలియజేయడం అయినది.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా నంద్యాల పట్టణములో పోలీసు అధికారులు వాహన తనిఖీలు చేస్తుండగా చాలావరకు రికార్డు లేని వాహనాలకు జరిమాన లేదా సీజ్ చేయడం జరుగుతుంది.కావున ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని తెలియజేశారు.

నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం కు దశ తిరిగింది.!

ఆంధ్ర ప్రగతి , నంద్యాల టౌన్ అక్టోబర్ 03: రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అభివృద్ధిలో భాగంగా నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం దశ తిరిగింది. ఎన్నో ఏళ్లుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం అభివృద్ధికి నోచుకో లేకుండా పోయింది. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా ప్రతిరోజు లక్షల్లో ప్రభుత్వానికి ఆదాయం అందిస్తున్న నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం అభివృద్ధికి నోచుకో లేకుండా బూత్ బంగ్లాల కనిపిస్తున్నప్పటికీ వచ్చిన ఏ అధికారికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన రాకపోవడం బాధాకరమైన విషయం. ఇటీవలి సాధారణ బదిలీల్లో భాగంగా సబ్ రిజిస్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాయబ్ అబ్దుల్ సత్తార్ ప్రభుత్వ కార్యాలయాల్లో వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ప్రతిపాదనలకు అనుగుణంగా నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం రూపురేఖలను మార్చి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కొత్త అందాలను తీసుకొచ్చేందుకు రాత్రి పగలు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అయితే అబ్దుల్ సత్తార్ రాకను జీర్ణించుకోలేని కొందరు తమ అనుకూలమైన అధికారులు నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తెప్పించుకోవడంలో విఫలము అవ్వడం వల్ల బాధతో సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్ పై అసూయతోను అబ్దుల్ సత్తార్ చేసే కార్యక్రమాల పై ఇష్టానుసారంగా రకరకాలుగా విమర్శిస్తున్నారు. కానీ నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షగలిగిన కొందరు దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్న సబ్ రిజిస్టర్ నాయబ్ అబ్దుల్ సత్తార్ పై గతంలో పనిచేసిన అధికారుల అండతో అదే పనిగా దుష్ప్రచారం ప్రారంభించారు. ఎలాగైనా గతంలో పనిచేసిన అధికారులే కొనసాగేందుకు నాయబ్ అబ్దుల్ సత్తార్ ను అడ్డుకునేందుకు సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించారని ఉద్యోగులు చర్చించుకోవడం కనిపించింది. ఎన్ని చేసినా నాయబ్ అబ్దుల్ సత్తార్ రాకను అడ్డుకోలేక పోయారు ఆఖరి అస్త్రంగా మంత్రిని గత అధికారులు తమ స్వార్థానికి ఉపయోగించుకున్నట్లు సమాచారం అయినా ఫలించకపోవడంతో, సబ్ రిజిస్టర్ అధికారి తన అనుయాయులతో సత్తార్ కు అవినీతి మరకలు అంటిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తప్పుడు కథనలు సృష్టించారు. ఇన్ని చేసినా సత్తార్ రాకను అడ్డుకోలేక పోయారు. నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నాయబ్ అబ్దుల్ సత్తార్ పదవి బాధ్యతలు చేపట్టి వచ్చి రావడంతోనే కార్యాలయాన్ని దాతల సహకారంతో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది రుచించని కొంతమంది సత్తార్ ను వ్యతిరేకిస్తు సత్తార్ పై అసత్య ఆరోపణలతో అవినీతి మరకలు అంటించేందుకు ప్రయత్నించారు.తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక అధికారిపై అభియోగాలు చేయడం మంచిది కాదని ఉద్యోగులే మాట్లాడుకోవడం కొసమెరుపు, ఇవేవీ పట్టించుకోని నంద్యాల సబ్ రిజిస్ట్రార్ సత్తార్ కార్యాలయాన్ని జిల్లాకు తగ్గట్టుగా కొత్త హంగులతో తీర్చిదిద్దే పనిలో పడ్డారు. ఎవరూ చేయని విధంగా సత్తార్ సబ్ రిజిస్టర్ కార్యాలయం రూపురేఖలను మారుస్తూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులతో సౌకర్యవంతంగా ఉండే విధంగా రూపురేఖలను మార్చివేశారు. కార్యాలయం పనులు వేగవంతం చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత అధికారుల ప్రమేయంతో ఆరోపణలు చేయడంతో ఇవేవీ పట్టించుకోకుండా కార్యాలయం అభివృద్ధికి కృషి చేయడం సబ్ రిజిస్ట్రార్ సత్తార్ ను ప్రజలు ప్రశంసించడం స్పష్టంగా కనిపిస్తుంది ఎట్టకేలకు త్వరలోనే కొత్త అందాలతో సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధమవుతుందని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

3,92,000 రూ"ల చెక్కులను మంత్రి నారా లోకేష్ కు అందజేసిన మంత్రిఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 03: నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అందించిన చెక్కులను గురువారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి అందజేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకొచ్చి వారి వంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని, ఈ 3,92,000 రూపాయల విలువ గల చెక్కులను నాలుగో విడతలో మంత్రివర్యులు నారా లోకేష్ కు అందించడం జరిగిందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ముందుకొచ్చిన వారందరికీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 03: ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మాణాలో ఆశించిన ప్రగతి కనబడడం లేదని పనితీరు మెరుగుపరచుకొని వచ్చే వారానికి పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ ఏఈ, డిఇ లను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి పని దినాలను అనుసంధానం చేసి వచ్చే వారానికి గృహ నిర్మాణాల ప్రగతి తీసుకరావాలన్నారు. గృహ నిర్మాణాలన్నీ ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ స్థాయిలో ఉండాలన్నారు. వచ్చే వారానికి 125 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని చెబుతున్నారో సంబంధిత లక్ష్యంపైనే తాను సమీక్ష నిర్వహిస్తానన్నారు. ఆళ్లగడ్డలో 16, సంజామల 10, రుద్రవరం 10, అవుకు 10, సిరివెళ్ల 5, బండి ఆత్మకూరు 6, ప్యాపిలి 5, కొలిమిగుండ్ల 5, బేతంచర్ల 6, నందికొట్కూరు 6, దొర్నిపాడు 5, గడివేముల 5, ఉయ్యాలవాడ 5, చాగలమర్రి 5 తదితర మండలాలలో డీఈలు పూర్తి చేస్తామన్న ఇళ్ల నిర్మాణాలపైనే సమీక్షిస్తానన్నారు. రుద్రవరం, పాములపాడు, గడివేముల, ప్యాపిలి తదితర మండలాలు 30 శాతం కన్న తక్కువగా పురోగతి ఉందని సంబంధిత ఏఈ, డీఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కాని పనులు చేయమని చెప్పడం లేదని జిల్లా ప్రగతి దిగువ స్థానంలో వున్నందున సాకులు చెప్పకుండా ప్రగతి కనపర్చాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గృహ నిర్మాణాలపై ఎంపీడీవోలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పునాది స్థాయిలో 50 ఉపాధి హామీ పని దినాలు, రూఫ్ స్థాయిలో 40 ఉపాధి హామీ పని దినాలు కల్పిస్తే వేతన రేటు కూడా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి అయిన ఇళ్లకు 68 శాతం మేరనే వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయించాలన్నారు.

పోన్నాపురం సచివాలయాన్ని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బందిని అడిగి పోన్నాపురం కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లు కాలువలు నిర్మించాలని ప్రజలు కోరారని తెలియజేయడంతో వెంటనే వాటిని స్పందించిన ఫిరోజ్ మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . అలాగే ఏదైనా సమస్యలు ఉంటే నాకు తెలియజేయాలని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ మున్నా కోడూరు జగదీష్ , వడ్డే జనార్ధన్ , నాగమద్దిలేటి ఈడిగా జనార్ధన్ గౌడ్ , మాజీ సర్పంచ్ భాస్కర్ ఖాజా శంకర్ సురేష్ చౌదరి , కెసిపి పుల్లయ్య కోడూరు శీను , విశ్వనాథ్ గౌడ్ విద్యా కమిటి చైర్మెన్ నాగార్జున ఎమ్మార్పీఎస్ రాము , నాగేశం అబ్దుల్లా , జనసేన పార్టీ ఇంచార్జీ శీలం శ్రీకాంత్, టిడిపి నాయకులు రాఘవ ,రామ్ నరసింహ, గోవిందు రాజులు, బిజెపి నాయకులు మోహన్ కిరణ్, నాగభూషణం మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పొన్నపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించండి.

-సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్.

ఆంధ్రజ్యోతి శ్రీశైలం అక్టోబర్ 03: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ స్పందిస్తూ, ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషిచేసి నిరుద్యోగ,యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మహానంది మండల నాయకుడు చంద్రుడు లు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతం కరువు, వలసలు,రైతుల ఆత్మహత్యలకు నిలయం. ఇలాంటి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి,ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని గత కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో సెక్షన్ 8(%××%) పొందుపరచి పార్లమెంటు సాక్షిగా ప్రకటించడం జరిగింది. 2014 ఎన్నికల ప్రచారం సందర్భంగా మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నేటి మన దేశ ప్రధాని నరేంద్ర మోది తిరుపతిలో వెంకన్న సాక్షిగా హామీ ఇవ్వడం జరిగిందని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోది సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్గా పలు రకాల ఉద్యమాలు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ విశాల ఉక్కు ఉద్యమాల వత్తిడితో గతంలో (2018)లో చంద్రబాబు నాయుడుఎన్నికల ముందు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం జరిగిందని,ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడం జరిగిందని అలాగే గతంలో (2018) ప్రతిపక్షంలో వున్న వై.యస్. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలోను ఎన్నికల ప్రచార సందర్భంలోను మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలల లోపు శంకుస్థాపన చేసి సంవత్సరం కాలంలో పూర్తి చేస్తామని కడప జిల్లా ప్రజానీకానికి హామీ ఇచ్చారని, 2019 లో అధికారంలోకి వచ్చిన తరువాత వై.యస్. జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనకే పరిమితమై ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభించకుండా, నిధులను కేటాయించకుండా జగన్ సర్కార్ 5 సంవత్సరాలు పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి జిల్లా ప్రజానీకాన్ని నిరుద్యోగ యువతీ,యువకులను ఘోరంగా మోసం చేసిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి అయితే ప్రత్యక్షంగా 10000 వేలు మంది నిరుద్యోగులకు పరోక్షంగా 25000 వేలు మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని,అలాగే ఈ పరిశ్రమకు అనుబంధంగా మరీ కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది, వీటి చుట్టూ రవాణా వ్యవస్థ (లారీలు, బస్సులు, ట్యాక్సీలు, ఆటోలు మొదలగునవి) హోటల్స్ , లాడ్జీలు, టూరిజం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలు బాగా అభివృద్ధి చెంది, వీటి ద్వారా కూడా కొన్ని వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి,నిరుద్యోగ యువతీ యువకుల వలసలను నివారించి వారికి ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశం కల్పించి, రాష్ట్ర ప్రజల చిరకాల కళ స్వప్నాన్ని నెరవేర్చాలని, రాష్ట్ర ప్రజల నిరుద్యోగ యువతీ, యువకుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి, ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

ప్రజా సంఘాల నిరసన దీక్ష.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 03: విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం జరుగుతున్న ఆందోళనలో రాష్ట్ర ప్రజానీకం కార్మికులు ఉద్యోగులందరూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గురువారం నంద్యాల పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షను ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టీ, రమేష్ కుమార్ పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు అధ్యక్షులుగా రైతు సంఘం సీనియర్ నాయకులు సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. దీక్ష కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్, రశేఖర్, సోమన్న, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శంకర్ లు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతికగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ఎన్నికల ముందు విశాఖ ఉక్కుల ను ప్రైవేట్ పరం చేయమని చెప్పి ఎన్నికలు అయిపోయిన తర్వాత చాలా స్పీడ్ గా విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నాలు వేగవంతం చేసిందని ఇప్పటికే అందులో పనిచేస్తున్నటువంటి 4000 మంది కాంట్రాక్టు కార్మికులను రాత్రికి రాత్రికి ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గంగా ఉందని 2500 మందికి పైగా విఆర్ఎస్ ప్రకటించి ఉద్యోగులను ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తుందని దీనికి తోడు మరో 500 మందికి పైగా ఉద్యోగులను డిప్టేషన్ పేరుతో వివిధ సంస్థలకు పంపించే ఏర్పాట్లు చేస్తుందని అంటే ఒక రకంగా చెప్పాలంటే విశాఖ ఉక్కును కారు చౌకగా అమ్మేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఉంటే ఇక్కడున్నటువంటి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వాళ్ళ అడుగులకు మడుగులు వత్తుతూ ఈరోజు ఆంధ్ర రాష్ట్రానికే తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి మూగెద్దుల్లా తల ఊపుతున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం మొత్తాన్ని మోసం చేయడమేనని కాబట్టి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు కార్మికులు ప్రజలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో జరగబోయే ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం రైతు సంఘం ఉపాధ్యక్షులు సురేష్, వీరన్న, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నరసింహులు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శంకర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు సిపిఐ రైతు సంఘం నాయకులు సిపిఎం న్యూ డెమోక్రసీ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.